# బీఆర్‌ఎస్‌కు మరోసారి మద్దతివ్వండి

**• మండలంలో మర్రి జమున ప్రచారం**


తిమ్మాజిపేట, నవంబర్ 9 : సంక్షేమ పథకాలు పెద్దపీట వేస్తూ పేదలకు చేయుతనిస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి మద్దతివ్వాలని, బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి మర్రి జనార్దన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే మర్రి సతీమణి మర్రి జమున ఓటర్లుకు విజ్ఞప్తి చేశారు. గురువారం మండలంలోని ఆవంచ గ్రామంలో మహిళలు, నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. గత పదేండ్ల లో మర్రిజనార్దన్‌రెడ్డి చేసిన అభివృద్ధి మీ ముందే ఉందని, కేఎల్ఐ నుంచి సాగునీరు ఇచ్చారని, గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించారన్నా రు. విద్యా, వైద్య రంగానికి పెద్దపీట వేశారని, నాగర్‌కర్నూల్ జిల్లాగా మారిన తర్వాత జిల్లాకు అనేక సౌకర్యాలు కల్పించారన్నారు. మెడికల్ కళాశాల ద్వారా నేడు పేద విద్యార్థులు వైద్యవిద్యను అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సారి కేసీఆర్‌ను ఆశీర్వదిస్తే, ఆసరా, రైతుబంధు పెంచనున్నారని, పేదలకు బీమా సౌకర్యం, రూ.400 కే సిలిండర్ ఇస్తామన్నారు. మరోసారి కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఆమె వెంట ఎమ్మెల్యే సోదరుడు వెంకట్‌రెడ్డి, ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, జక్కా ప్రశాంతి, వేణుగోపాల్‌గౌడ్ పాల్గొన్నారు..



ఆవంచలో ప్రచారంలో చేస్తున్న మర్రి జమున

**జోరుగా ఎన్నికల ప్రచారం**

బిజినపల్లి, నవంబర్ 9 : మండలంలోని పలు గ్రామాలు, తండాలలో గురువారం ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మూడోసారి మర్రి జనార్దన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. తొమ్మిదేండ్లలో నాగర్‌కర్నూల్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. పాలెంలో సర్పంచ్ లావణ్య నాగరాజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



పాలెంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు





ఎమ్మెల్యే మర్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

**ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లోకి..**

తాడూరు, నవంబర్ 9 : మండలంలోని పాపగల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం నాడు ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సమక్షంలో జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలందరు బీఆర్‌ఎస్‌ను గెలిపించాలన్నారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకున్నామని, రానున్న ఎన్నికల్లో గెలిచిన తర్వాత మరింత అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు.

## జిల్లాలో మొత్తం 29 నామినేషన్లు

**• జిల్లా ఎన్నికల అధికారి ఉదయ్‌కుమార్**

నాగర్‌కర్నూల్, నవంబర్ 9 : జిల్లాలో 7వ రోజున మొత్తం 29 మంది అభ్యర్థులు నామినేషన్ వేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఉదయ్‌కుమార్ వెల్లడించారు. ఈనెల 3వ తేదీన ప్రారంభమైన నామినేషన్ల ఘట్టం నుంచి ఇప్పటివరకు మొత్తం 69 నామినేషన్లు దాఖలయ్యాయన్నారు. శుక్రవారంతో నామినేషన్ల గడువు ముగియనున్నట్లు తెలిపారు. ఎన్నికల నామినేషన్ 7వ రోజున ఆయా నియోజకవర్గాల్లో రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు సమర్పించారని తెలిపారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి 25 నామినేషన్లు, కొల్లాపూర్ నియోజకవర్గానికి 23 నామినేషన్లు, అచ్చంపేట నియోజకవర్గానికి 21 నామినేషన్లు నేటి వరకు దాఖలయ్యాయన్నారు. గురువారం కొల్లాపూర్ నుంచి 8 నామినేషన్లు, అచ్చంపేట నుంచి 13 మంది నామినేషన్లు దాఖలు చేశారు.

**నాగర్‌కర్నూల్‌లో ఎనిమిది నామినేషన్లు ..**

గురువారం నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో 8 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలయ్యాయన్నారు. బీఎస్పీ పార్టీ నుంచి కె.కుమార్ రెండుసెట్లు, స్వతంత్ర్య అభ్యర్థులుగా వడ్డె శివకృష్ణ, ఖానాపురం ముఖేశ్‌కుమార్, మిద్దె రాములు నామినేషన్లు వేశారు. అదేవిధంగా ఆలియన్స్ ఆఫ్ డెమక్రసి సిఫామ్మ్స పార్టీ తరపున కర్నె జానకిరాములు, బహుజనముక్తి పార్టీ నుంచి గడ్డం విజయ్‌కుమార్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుంచి కూచకుళ్ళ రాజేశ్‌రెడ్డిలు నామినేషన్లు వేసినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## 14న కళాఉత్సవ జిల్లాస్థాయి పోటీలు

**■ డీఈవో గోవిందరాజులు**

నాగర్‌కర్నూల్, నవంబర్ 9 : ఈనెల 14వ తేదీన జిల్లా కేంద్రంలోని జాతీయోన్నత పాఠశాలలో కళాఉత్సవ జిల్లాస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి గోవిందరాజులు ప్రకటనలో తెలిపారు. ఓకల్ మ్యూజిక్ క్లాసికల్, ట్రెడిషనల్ ఫోక్, ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్ క్లాసికల్, ట్రెడిషనల్ ఫోక్, డాన్స్ క్లాసికల్, ఫోక్, విజువల్ ఆర్ట్స్ 2- డైమెన్షల్, 3- డైమెన్షల్, ఇండిజియస్ టాయ్స్ అండ్ గేమ్స్, డ్రామాషోలో యాక్టింగ్‌పై పోటీలుంటాయన్నారు. బాలురు, బాలికలకు వ్యక్తిగతంగా పోటీలలో పాల్గొనాలన్నారు. పై తెలిపిన ప్రతి పోటీలలో ప్రథమస్థానంలో నిలిచిన వారిని రాష్ట్రస్థాయికి పంపిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి (9989921105)ని సంప్రదించాలని సూచించారు.

# రాష్ట్రస్థాయి అండర్-14 ఫుట్‌బాల్‌కు విద్యార్థి ఎంపిక



రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్‌కు ఎంపికైన విద్యార్థితో పాఠశాల యాజమాన్యం

నాగర్‌కర్నూల్ టౌన్, నవంబర్ 9 : రాష్ట్రస్థాయి అండర్ -14 ఫుట్‌బాల్ జ ట్టుకు జిల్లా కేంద్రంలోని సీఎన్‌ఆర్ పా ఠశాలకు చెందిన విద్యార్థి ఎంపిక య్యా రు. గద్వాలలో సోమనాద్రి స్టేడియం లో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఫుట్‌బాల్ అండర్-14 సెలక్షన్‌లో త్రిషలేశ్వర్ (6వ తరగతి) వి ద్యార్థి రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ జట్టుకు ఎంపికయ్యారని పాఠశాల ఫౌండర్ భా స్కర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల యాజమాన్యం ఫసియోద్దీన్, వేంకటేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ నర్సింహమూర్తి, వైస్‌ప్రిన్సిపాల్ రాజశేఖర్‌శర్మ, వ్యా యామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, నరేశ్, ఆనంద్‌లు అభినందనలు తెలిపారు.

## కష్టపడి చదివి అత్యున్నత శిఖరాలను చేరుకోవాలి

నాగర్‌కర్నూల్ టౌన్, నవంబర్ 9 : కష్టపడి చదివి అత్యున్నత శిఖరాలను చేరుకోవాలని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రెటరీ సబితా అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో బీసీ గురుకుల విద్యాలయంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో అందరికి న్యాయం అందిచడమే న్యాయవిజ్ఞాన సదస్సు ముఖ్య ఉద్ధేశమని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మీరు మంచి ఆశయంతో చదివినప్పుడే మీ కుటుంబానికి, గ్రామానికి, దేశానికి ఉపయోగపడుతుందన్నారు. దేశ అభివృద్ధిలో మీరు కీలకపాత్ర పోషిస్తారన్నారు. కుటుంబంలో ఎవరికైనా ఏమైనా సమస్యలుంటే మా సంస్థను సంప్రదించాలని, ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే మొదటగా మీ టీచర్‌కు తర్వాత తల్లిదండ్రులకు తెలియపర్చాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు మధుసూదన్ రావు, ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## సోషల్ మీడియా ప్రచారాలకు అనుమతి తప్పనిసరి

నాగర్‌కర్నూల్, నవంబర్ 9: శాసనసభ ఎన్నికల సందర్భంగా దినపత్రికలు, ప్రసార ఛానల్, సామాజిక మాధ్యమాల్లో వచ్చే పెయిడ్ న్యూస్, పెయిడ్ ఆర్టికల్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలని ఎన్నికల శిక్షణ పర్యవేక్షణ నోడల్ అధికారి నర్సింగరావు ఎంసీఎంసీ కమిటీకి సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఎంసీఎంసీ కమిటీ సభ్యులకు ఎన్నికల సందర్భంగా ఎంసీఎంసీ అమలు పర్చాల్సిన అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాటిలైట్ చానల్స్, కేబుల్ చానల్స్‌లో వచ్చే ప్రసారాలను అన్నింటిని రికార్డింగ్ చేయడం, అదేవిధంగా పెయిడ్ న్యూస్, పెయిడ్ ఆర్టికల్స్ క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సూ చించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రతిఅంశాన్ని పరిశీలించి వాటికి అనుగుణంగా విధించిన ధరల పట్టిక ఆధారంగా అభ్యర్థుల వ్యయ సమాచారాలను ఎప్పటికప్పుడు వ్యయ నోడల్ అధికారులకు అందజేయాలని సూచించారు. సామాజిక మాధ్యమాలు ఇతర మాధ్యమాల్లో అభ్యర్థులు రోజువారీ ప్రచార ప్రకటనలను ముందస్తు అనుమతి తీసుకునేలా ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల ద్వారా రాజకీయ పార్టీల అభ్యర్థులకు తెలియజేయాలని కోరారు. సోషల్ మీడియాలో ప్రచారమయ్యే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఏ రకమైన మధ్యమాలతోనైనా ప్రచారాలు నిర్వహించే ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా ఎంసీఎంసీ ద్వారా ప్రకటన అనుమతి కోసం ఎంసీఎంసీ అనుమతి పత్రం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. సినిమా థియేటర్ల ప్రకటనలు, ఒకేసారి ఎక్కువమందికి చేరేలా (సమూహ సందేశాలు) బల్క్ ఎస్ఎంఎస్‌లు, (స్వర సందేశాలు) వాయిస్ ఎస్ఎంఎస్‌లపై కూడా అనుమతి తప్పనిసరి అన్నారు. జిల్లాలో శాసనసభ ఎన్నికల సందర్భంగా ఎంసీఎంసీ కమిటీ నిర్వహించాల్సిన బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్ చంద్రశేఖర్ వివరించారు. సమావేశంలో ఏపీఆర్‌వో తిరుపతయ్య, ఎంసీఎంసీ కమిటీ సభ్యులు కౌశల్ కిశోర్ పాండే, శ్రీధర్, దినకర్‌రావు, లక్ష్మణ్, ఎండీ పాషా, సోషల్ మీడియా పర్యవేక్షణ నిష్ణార్థులు హర్షత్, శ్రీకర్‌యాదవ్, గురుబ్రహ్మేంద్ర దీక్షిత్, శ్రీను, అనసూయ, కల్పన పాల్గొన్నారు.


**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**





**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై '1' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి. Cont. 7799955358, 7799955357

NT-MBNR

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

NT-314452

To Book your Classified 4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.